# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in

సంపుటి - 01 | సంచిక : 284 | హైదరాబాద్ | ఆదివారం 02 - 03 - 2025 | పేజీలు - 6 | వెల.4/-



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459


# అక్రమ సరఫరాపై ఉక్కుపాదం



- కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలం: సీఎం రేవంత్
- నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలి
- నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోంది.

**హైదరాబాద్**

కఠినమైన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ ఆదేశించారు. గనుల శాఖపై శనివారం జరిపిన సమీక్షలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలి. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోంది. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలి' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇక గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలన్నారు.



## కేసీఆర్ అప్పు చేసి సంపద సృష్టించి
# ప్రజలకు పంచారు

- బ్యాగులు మోయవద్ద కాంగ్రెస్ ఇంఛార్జ్ అనడం పెద్ద జోక్
- కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ చరిత్ర అంతా బ్యాగులు మోయడమే
- ఒక్క ఏడాదిలోనే లక్షా 50 వేల కోట్ల రూపాయల అప్పు చేసి రేవంత్ ఏం చేసిండు?
- తెలంగాణను దోచుకుని రాహుల్ గాంధీ అకౌంట్‌లో డబ్బులు వేస్తున్నారు.
- కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ నిలుస్తుంది. గెలుస్తుంది

**హైదరాబాద్**

చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఎంపిపి గోవర్ధన్ రెడ్డితో సహా పలువురు సర్పంచ్ లు 500 మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు. వారిని మాజీ మంత్రి కేటీఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. కేటీఆర్ మాట్లాడుతూ బ్యాగులు మోసి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డిని పక్కన పెట్టుకొని బ్యాగులు - మిగతా3లో

## 12 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు.?

12వ తేదీన ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు

15వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది.



## స్థానికంకోసం ఎలుగెత్తి చాటాలి

- భారతీయ ఉత్పత్తులు విదేశాలకు వెళుతున్నాయి
- ప్రచారోద్యమం సత్ఫలితాలు సాధిస్తోంది
- 'ప్రపంచం 21వశతాబ్దపు భారత్‌ను ఆసక్తితో పరికిస్తున్నది
- ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు

## రేవంత్ రెడ్డి, కేసీఆర్
# పాత మిత్రులు

- కేంద్రం తెలంగాణకు 10 లక్ష కోట్లు ఇచ్చింది
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటాం
- గత వారం రోజులుగా బీజేపీపైనా, వ్యక్తిగతంగా తనపైనా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతోంది
- అభయ హస్తం పేరుతో ఆరు గ్యారంటీలు, హామీలు ఇచ్చి విస్మరించింది



**హైదరాబాద్**

ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో, దానిని కప్పిపుచ్చుకునేం దుకే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై విమర్శలు చేస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేంద్రం గత పదేళ్లలో తెలంగాణకు పది లక్షల కోట్లు ఇచ్చిందని, రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటామని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి తనపై చేసిన విమర్శలను తిప్పికొట్టారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత వారం రోజులుగా బీజేపీపైనా, వ్యక్తిగతంగా తనపైనా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణకు ప్రాజెక్టులు, నిధుల కేటాయింపును అడ్డుకుంటున్నానని తనపైన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతోందని, అభయ హస్తం పేరుతో ఆరు గ్యారంటీలు, హామీలు ఇచ్చి విస్మరించిందని -



# మణిపూర్ సంక్షోభం..

- జనసంచారంపై ఉన్న ఆంక్షలను ఎత్తేయాలని..
- మార్చి 8వ తేదీ నుంచి ఆ రాష్ట్రంలో సాధారణ స్థితి నెలకొల్పాల్సిందే
- మార్చి 8వ తేదీ నుంచి మణిపూర్ లో అన్ని రోడ్లపై ప్రజలు స్వేచ్ఛగా తిరగాలి
- ఎవరైనా జనసంచారానికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు
- హోం శాఖ మంత్రి అమిత్ షా



## ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు చర్యలు

- ఆ వాహనాలకు ఇంధనం బంద్..!
- కాలుష్య నియంత్రణకు ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు
- పర్యావరణ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా.
- పాత వాహనాలపై ఆంక్షలు, స్మోగ్ నిరోధక చర్యలు తప్పనిసరి

## టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదు

## రేపు (ఆదివారం) రాత్రి వరకు నలుగురి ఆచూకీ దొరుకుతుంది

## మిగిలిన వారి ఆచూకీకి మరింత సమయం పడుతుంది

**దోమలపెంట**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై కీలక అప్డేట్ వచ్చేసింది. సొరంగం ప్రమాదంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది మృతి చెందినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈరోజు ఉదయం టన్నెల్ ప్రమాదస్థల ప్రాంతానికి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి చేరుకుని అక్కడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని తెలిపారు. రేపు (ఆదివారం) రాత్రి వరకు నలుగురి ఆచూకీ దొరుకుతుందన్నారు. మిగిలిన వారి ఆచూకీకి



# 12 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు..?

**హైదరాబాద్:** ఈ నెల 12వ తేదీ నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్లు సమాచారం. 12వ తేదీన ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. 15వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది. మార్చి చివరి వారంలో సీఎం రేవంత్‌రెడ్డి బృందం ఢిల్లీకి వెళ్లనుంది. ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రులను రాష్ట్ర ప్రభుత్వ బృందం కలవనుంది. కాగా, తెలంగాణ సర్కార్ శనివారం.. పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలను ప్రారంభించనుంది. పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సంఘాలచే ఆర్టీసీ అద్దె బస్సులు- మొదటి విడతలో 50 బస్సులకు పచ్చ జెండా ఊపి సీఎం ప్రారంభించనున్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లింపు, 31 జిల్లాల్లో మహిళా సంఘాలచే పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం అయిల్ కంపెనీలో ఒప్పందాలు, 32 జిల్లాల్లో జిల్లాకు 2 మెగా వాట్ల చొప్పున 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లకు వర్చువల్‌గా సీఎం శంకు స్థాపన చేయనున్నారు. 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామక నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేయనుంది. ఇదిలా ఉండగా, ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గనుల శాఖపై శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేప్టటే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక



సరఫరా చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందని.. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా అధికారులను సీఎం ప్రశ్నించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు.

# రెడ్డి కాంగ్రెస్ వర్సెస్ బీసీ కాంగ్రెస్

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు, ఆధిపత్య పోరు, వర్గ విభేదాలు, సీనియర్స్ వర్సెస్ జూనియర్స్ వార్ ఇలాంటివన్నీ సర్వసాధారణమే. ఇవి లేకపోతే తెలంగాణ కాంగ్రెస్ పాలిటిక్స్ ఊహించలేం. ప్రతిపక్షంలో ఉన్నా , అధికారం చేతికొచ్చినా తీరు మాత్రం సేమ్ టూ సేమ్. తాజాగా గ్రూపు రాజకీయాలు కాస్త ప్రక్కకు జరిగి ఇప్పుడు బిసి వర్సెస్ రెడ్డి సమాజిక వర్గం పేరుతో విమర్శల దాడి పెరిగింది. ఏదో? అలవోకగా వచ్చిన మాటలంటే కాదు , కాంగ్రెస్ లో జమానా కాలం నుండి ఉండికూ?డా వాళ్లు మాట్లుతున్న మాటలు వింటుంటే ఇందేందిరా భయి కాంగ్రెస్ లొల్లి అనకతప్పడంలేదు. ఎందుకిలా ఒక్కరి తరువాత ఒకరు అన్నట్లు బిసి నేతలు కాంగ్రెస్ లో రెడ్డి సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారనేది కోటి డాలర్ల ప్రశ్నగా మిగిలింది. నిన్నగాక మొన్న తీన్మార్ మల్లన్న బిసి బహిరంగ సభలో రెడ్డి సామాజికవర్గంపై అగ్గిమీద గుగ్గిలంలా మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి చివరి రెడ్డి సిఎం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే 2028 ఎన్నికల్లో తెలంగాణకు బిసి ముఖ్యమంత్రి కాబోతున్నాడంటూ , బిప్ సౌండ్స్ వేయాల్సిన పదజాలంతో రెడ్డిసామాజిక వర్గంపై రెచ్చిపోయారు. కులగణన పేరుతో 42లక్షల మంది బిసిలను చంపేస్తారా, లెక్కలోనే లేకుండా చేస్తారా అంటూనే 16లక్షల మంది ఓసీ జనాభా ఎలా పెరిగారంటూ ప్రశ్నించారు.కులాల మధ్య చిచ్చురేపుతున్న నోటిదూల వెనుక వ్యూహం ఇదేనారేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించిన కులగణన సర్వేనే తగులబెట్టి, అది ఓ చెత్త సర్వే అంటూ రెచ్చిపోయారు. ఇలా బిసిలను ఐక్యం కావాలంటూనే రెడ్డి సామాజిక వర్గంపై చెలరేగిపోయారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న. బిఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అదేపనిగా ప్రభుత్వతీరును ఎండగడుతూ, కాంగ్రెస్ పార్టీ మనసు దోచుకున్న మల్ల, రేవంత్ రెడ్డి సహకారంతో పార్టీలోకి ఎంట్రీ ఇవ్వడం, ఎమ్మెల్సీగా గెలవడం జరిగింది. ఒక్కమాటలో చెప్పాలంటే మల్లన్న రాజకీయ భవిష్యత్ కు మార్గం చూపింది కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రోత్సాహం. మరి ఇప్పుడు ఎందుకిలా రెడ్డి సమాజికవర్గంపై కత్తులు నూరుతున్నాడనేది అంతుచిక్కడంలేదు.ఒకవేళ రేవంత్ వ్యూహంలో మల్లన్న దూకుడు భాగమైతే అది రెడ్డి వర్గాన్నె ఎందుకు టార్గెట్ చేస్తారు. అలా చేయడం ద్వారా బిసిలు కాంగ్రెస్ కు మరింత




దగ్గరవుతారని ఇలా సొంత ఇంట్లో కులం మంట పెట్టి చలికాచుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. దశాబ్దాలుగా రెడ్డి పాలన ,పెత్తనం ఇక చాలు, బిసిల ఓట్లు ఎలాగో ఎక్కువ , మనం అధికారం రావడానికి? ఏం తక్కువ అనుకుని ముందుకు దూసుకుపోతున్నారనే మాటలు వినిపిస్తున్నాయి. ఇలా సొంత పార్టీలో మల్లన్న రేపిన కులం కుంపటి ఎంతరకూ కాంగ్రెస్ కు మేలు చేస్తుందో చూడాలి. ఇదిలా ఉంటే తాజాగా మరో బిసి సీనియర్ నేత, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ సైతం, కాంగ్రెస్ పార్టీలో కొందరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు తన రాజకీయ భవిష్యత్ కు దెబ్బకొట్టారని తీవ్ర ఆరోపణలు చేసారు.ఏకంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానా రెడ్డి అంటూ పేర్లు ప్రస్తావించి మరీ రెడ్డి సామాజిక వర్గంపై సంచలన వ్యాఖ్యలు చేసారు.యాదవులకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వరా అంటూ నిలదీశారు.రాహుల్ గాంధీ గట్టిగా చెబితేనే కులగణనకు ఈ రెడ్డి నేతలు ఒప్పుకున్నారని, లేదా కులగణన కూడా జరిగేదికాదంటూ మరో అడుగు ముందుకేసి సొంత పార్టీలో రెడ్డినేతలను రచ్చకీడ్చారు. సాధారణంగా వివాదాలకు ఆమడదూరంలో ఉండే అంజన్ కుమార్ యాదవ్ , ఒక్కసారిగా రెడ్డినేతలపై కత్తులు దూయడం వెనుక కారణాలేంటి..? ఈ ఇద్దరు నేతల మాటల తూటలచాటున దాదిన రాజకీయ వ్యూహంపై సర్వత్రా చర్చనడుస్తోంది. అంజన్ కుమార్ యాదవ్ దాదాపు రాజకీయాలకు దూరమైపోయారు అనుకున్న సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అవునన్నా, కాదన్నా రేవంత్ నాయకత్వంలో తన కుమారుడు అనిల్ కుమార్ యాదవ్ కు రాజ్యసభ ఎంపీగా ప్రాధాన్యత దక్కింది. ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కూడా రేవంత్ కు అత్యతంత సన్నిహితుల్లో ఒకరు, తాను నమ్మిన కోర్ టీమ్ లో ఒకడు . మల్లన్న సైతం రేవంత్ తో సన్నిహితింగానే మెలుగుతున్నారు. బిఆర్ ఎస్ పై ప్రజావ్యతిరేకత కలగడంలో కీలకంగా వ్యవహరించారు. రేవంత్ సపోర్టుతో ఎమ్మెల్సీ అయ్యారు. ఇలా రెడ్డివర్గంపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్న ఈ ఇద్దరు కాంగ్రెస్ నేతలూ రేవంత్ కు సన్నిహితులే. మరెందుకు ఇలా ఆ సామాజివర్గాన్నే రెచ్చగొడుతున్నారనేది వెనుక పెద్ద వ్యూహమే ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి.బిసి కాంగ్రెస్,వర్సెస్ రెడ్డి కాంగ్రెస్ గా వేరుచేయడంతో మొదలై బిసిలకు ప్రాధ్యాన్యత ఇచ్చేలా చేస్తూ, తమ కాంగ్రెస్ సాధించిన ఘనతగా తిరిగి కాంగ్రెస్ కు బిసిలను ఫిక్స్ ఓగ్ బ్యాంక్ గా మార్చాలనేది రేవంత్ వ్యూహం లో భా?గమంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇలా బిఆర్ ఎస్ కు బిసిలు మరలకుండా కాంగ్రెస్ తో ఉండేలా , రేవంత్ అండతోనే ఇలా బీసి నేతలు రెడ్లపై రెచ్చిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# సౌత్ హైదరాబాద్ పరుగులు

**హైదరాబాద్ :** రైజింగ్ తెలంగాణ పేరుతో రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. మరో భారీ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ప్రస్తుత రింగ్ రోడ్డు నుంచి త్వరలోనే నిర్మించనున్న రీజినల్ రింగ్ రోడ్డుకు అనుసందానంగా దాదాపు.. 41.5 కిమీ మేర నిర్మించనున్నారు. దీనికి దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా పేరును పెట్టాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా రూ.4.030 కోట్ల మేర ఖర్చు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అంచనాలు రూపొందించగా.. హైదరాబాద్ నగరాన్ని దక్షిణం వైపు విస్తరించాలన్న రేవంత్ ఆలోచనలకు ఈ ప్రాజెక్టు కీలకంగా పని చేస్తుందని అంటున్నారు. హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా రూపొందించాలనే ప్రణాళికల్లో నుంచి పుట్టుకు వచ్చిన ఫూచర్ సిటీ నిర్మాణంతో పాటుగా మహానగరాన్ని అన్ని వైపులా విస్తరించాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక. అందుకు తగ్గట్టుగానే.. ఓవైపే నెలకొన్న పరిశ్రమలు, ఐటీ సెక్టార్ వంటి రంగాలను నగరం చుట్టూరా విస్తరించేందుకు.. ఫ్యూఛర్ సిటీని శంషాబాద్ వైపు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఆలోచనలకు కొనసాగింపుగా.. మరో భారీ గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణానికి రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపారు. ఇందులో భాగంగా.. ప్రస్తుతం నగరం చుట్టూ ఉన్న రీజినల్ రింగ్ రోడ్డు రావిర్యాల ఇంటర్ ఛేంజ్ నుంచి ఆమన్ గల్ దగ్గర ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు వరకు దాదాపు 41.05



కి.మీ మేర నిర్మించనున్నారు. ఓఆర్ఆర్ ? ఆర్ఆర్ఆర్ మధ్య అనుసంధానంగా ఈ నూతన హైవే ఉండాలన్నది సర్కార్ ఆలోచనగా కనిపిస్తోందిప్రస్తుత మహానగరానికి ఓఆర్ఆర్ బాటలు వేస్తే.. భవిష్యత్ విశ్వనగర ఆవిష్కరణలో ఆర్ఆర్ఆర్ కీలక పాత్ర పోషిస్తుందన్నది తెలంగాణ ప్రభుత్వ ఆలోచన. అందులో భాగంగానే.. నిర్మించ తలపెట్టిన ఫ్యూచర్ సిటీ, ఆదిభట్ల వంటి కీలక ప్రాంతాల నుంచి ఆమన్ గల్, దాని సమీప ప్రాంతాలకు రవాణాను సులభతరం చేయొచ్చని భావిస్తున్నారు. రేవంత్ రెడ్డి కలల ప్రాజెక్టు అయిన ఫ్యూచర్ సీటీకి సకల సౌకర్యాలు, అన్ని వైపుల నుంచి ప్రయాణ మార్గాల్ని అనుసంధానించేందుకు.. ఈ రహదారి నిర్మించాలని ఆలోచిస్తున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతల్ని రేవంత్ సర్కార్.. హైదరాబాదా మెట్రో డెవలప్ మెంట్ అథారిటీ , హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ లకు అప్పగించారు.రేవంత్ సర్కార్ యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని తలపెడుతున్న ఈ ప్రాజెక్టు కోసం ఫిబ్రవరి 28 నుంచి ఊఓఆం బిడ్లు ఆహ్వానించనున్నట్లు తెలిపింది. ఈ భారీ ప్రాజెక్టు నిర్మించేందుకు అర్హులైన బిడ్డర్లు, ఏజెన్సీలు కొటేషన్లు సమర్పించాలని కోరారు. కాగా.. ఈ రతన్ టాటా రేడియల్ రహదారిని రెండు ఫేజ్ లలో నిర్మించనున్నారు. ఇందులో మొదటి భాగాన్ని ఓఆర్ఆర్ దగ్గరి రావిర్యాల నుంచి మీర్ ఖాన్ పేట్ వరకు 19.2 కి.మీ నిర్మించనున్నారు. ఇందుకోసం రూ.1,665 కోట్ల అంచనా వ్యయాన్ని ఖర్చు చేయనున్నారు.రెండో దశలో మీర్ ఖాన్ పేట నుంచి ఆమన్ గల్ దగ్గరి ప్రతిపాదిత ఆర్ఆర్ఆర్ రోడ్డు వరకు 22.30 కి.మీ నిర్మించనున్నారు. ఇందుకోసం రూ. 2,365 కోట్లను వెచ్చించనున్నట్లు సమాచారం. రేవంత్ సర్కార్ తలపెట్టిన ఈ ప్రతిపాదత రహదారిని 6 లేన్లతో నిర్మించనుండగా.. ఇది ఇబ్రహీం పట్నం, మహేశ్వరం,కందుకూరర్, యాచారం, కడ్తాల్, అమన్ గల్ మండలాలతో పాటు రంగారెడ్డి జిల్లాలోని 14 గ్రామాల నుంచి వెళ్లనుంది.

## రేవంత్ రెడ్డి, కేసీఆర్ పాత మిత్రులు

-మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డిపై అసంతృప్తి వ్యక్తం అవుతోందని, తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి మాటలను పట్టించుకోవడం లేదని అన్నారు. తాను సిద్ధాంతానికి, విలువలకు కట్టుబడి ఉండే వ్యక్తినని, సీఎం వైఫల్యాలు, అసమర్థతను తనపైన రుద్దితే సహించబోనని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నపుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రాజెక్టులకు కేటాయింపులు చేయాలని సూచించారు. రీజినల్ రింగ్ రోడ్డుకు ప్రధానిని తానే ఒప్పించానని, రీజినల్ రింగ్ రోడ్డు తొలి ఫేజ్‌కు త్వరలోనే నిధులు విడుదల అవుతాయని తెలిపారు. అలాగే దక్షిణాదిలో లోక్‌సభ సీట్లు తగ్గుతాయని గగ్గోలు పెడుతున్నారని, సీట్లు తగ్గిస్తామని కేంద్రం చెప్పిందా లేదా మోదీ, అమిత్ షా చెప్పారా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ పాత మిత్రులని, కేసీఆర్ కాంగ్రెస్‌తో కలిసి పని చేశారని గుర్తు చేశారు. ఎస్ఎల్బీసీ దగ్గర పనులు జరుగుతుంటే వెళ్లి రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు.

## కేసీఆర్ అప్పు చేసి సంపద సృష్టించి ప్రజలకు పంచారు




-మొదటిపేజీ తరువాయి

మోయొద్దని కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అప్పట్లో చంద్రబాబుకు బ్యాగులు మోస్తే ,ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానానికి రేవంత్ రెడ్డి బ్యాగులు మోస్తున్నాడని ఆరోపించారు. మంచి మైక్ లో చెప్పాలి చెడు చెవిలో చెప్పాలంటున్న రేవంత్ ఒక్క మంచి పని చేయలేదు కాబట్టే ఎవరూ మైక్ లో చెప్పడం లేదన్నారు. హైడ్రా విధ్వంసం, ఆర్ఆర్ టాక్స్, భూకబ్జాలు, అంతులేని అవినీతితో కుప్పకూలిన ఎస్ఎల్బీసీ టన్నెల్, మొన్ననే కొట్టుకపోయిన పెద్దవాగు, మునిగిన వట్టెం పంప్ హౌస్ ఇలా చెప్పడం మొదలుపెడితే రేవంత్ చెవుల నుంచి రక్తం కారుతుందన్నారు. జనవరి 26న ఖాతాల్లో డబ్బులు పడతాయని హామీ ఇచ్చి, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని చెప్పారు. రుణమాఫీ జరగలేదు, పెన్షన్లు పెరగలేదు, రైతు భరోసా లేదు, ఆడబిడ్డలకు తులం బంగారం లేదు, కళ్యాణ లక్ష్మి నిలిపివేశారు" అని ఆరోపించారు. "హైడ్రా, మూసి కూల్చివేతలతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని దెబ్బతీశారు. మేడ్చల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య చేయడం దురదృష్టకరయని అన్నారు రాబోయే పంచాయతీ, ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయాన్ని సాధిస్తుందని, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. "తెలంగాణ ప్రయోజనాల కోసం కేసీఆర్ గారే శ్రీరామరక్ష అన్న కేటీఆర్, గులాబీ జెండా ఎగిరితేనే తెలంగాణ గెలుస్తుంది నిలుస్తుందని అన్నారు.

## జనాభాకు మించి ఎస్సీ రిజర్వేషన్లను అనుభవించిన మాలలు..



**హైదరాబాద్:** మాలలు జనాభాకు మించి ఎస్సీ రిజర్వేషన్ ఫలాలను అనుభవించారని ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆరోపించారు. ఎస్సీ రిజర్వేషన్ల సమాన కంపెనీ కోసం తాము వర్గీకరణ ఉద్యమం చేపడితే మాలలు అడ్డుకున్నారని విమర్శించారు. జస్టిస్ షమీ అక్తర్ నివేదిక శాస్త్రీయంగా లేదని గ్రూపుల్లో కులాల చేర్పు సరిగ్గా లేదని, దీనిని సవరించాలన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఎస్సీ కులాల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఎస్సీలలోని నేతకాని, మహార్, ఓలియ దాసరి, మాల దాసరి, మిత్ అయ్యల్‌వార్, డోర్, మంగ్, మాంగ్ గరోడి తదితర కులాలను ప్రత్యేక గ్రూపులో కాకుండా గ్రూపు-3లో చేర్చారని, మాలల ఒత్తిడి వల్లనే ఇది జరిగిందని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణలో అన్ని కులాలకు న్యాయం జరగాలన్నదే తన లక్ష్యమన్నారు. ఎస్సీలలోని అన్ని కులాలకు తహసీల్దార్ ద్వారా కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ వెంకటేష్ మెహతా మాట్లాడుతూ నేతకాని కులస్థులను ప్రత్యేక గ్రూపులో చేర్చాలని, మాలలతో కలిసి ఉండమని అన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాలకు చెందిన నేతలు బి.దీపక్‌కుమార్, పృథ్వీరాజ్‌యాదవ్, దుర్గం రాజేష్, రాంబాబు, బాలాజీ, చంద్రశేఖర్, సోమయ్య, కిష్టయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం.. ఎనిమిది మంది మృతి

-మొదటిపేజీ తరువాయి

మరింత సమయం పడుతుందని తెలిపారు. టన్నెల్ బోరు మిషన్ కట్ చేసి ఆపరేషన్ చేస్తున్నారని చెప్పారు. టన్నెల్ సహాయక చర్యలపై ప్రతిపక్షాలు ఘటనపై ఇష్టానుసారంగ మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అత్యంత విచారకరం: ఎమ్మెల్యే వంశీకృష్ణ**

టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది చనిపోవడం అత్యంత విచారకరమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. రాడార్ ద్వారా నలుగురి మృతదేహాలు ఒకచోట.. మరో ఇద్దరివి మరోచోట.. మరో ఇద్దరివి మరోచోట గుర్తించారని తెలిపారు. అక్కడ తవ్వకాలు జరుగుతున్నాయని.. రేపు మధ్యాహ్నానికల్లా మృతదేహాలు బయటపడే అవకాశం ఉందని ఎమ్మెల్యే వంశీ కృష్ణ పేర్కొన్నారు.

## మళ్లీ మట్టిపాత్రలలో వంటకాలు

**హైదరాబాద్ :** మట్టి పాత్రలు అంటే మన పూర్వీకుల కాలంలో వాడేవాళ్లు. ఇంకా చెప్పాలంటే రెండు తరాల కిందటి వరకు వాటిని బాగానే వినియోగించారు. మంచినీళ్లు తాగే కుండల నుండి వంట పాత్రల వరకూ అన్ని మట్టితో చేసినవే ఉండేవి. వాటిని వాడితేనే ఆరోగ్యం. అందుకే పెద్దలు మట్టి పాత్రలలో చేసే వంటలను ఇష్టంగా తినేవారు. తరువాత రోజుల్లో పరిస్దితులు మారిపోయాయి. కాలక్రమంలో మట్టి పాత్రలు కనుమరుగైయ్యాయి. ఎంతలా అంటే అప్పట్లో ఉండేవి ఇవి అనేలా పరిస్దితులు వచ్చాయి.కానీ నేటి రోజుల్లో సీన్ రివర్స్ అయ్యింది.మనం మట్టి నుండే వచ్చాం.. ఆ మట్టి నుండే మనుగడ నేర్చుకున్నాం.. దాన్ని మరిచినా భేషుగ్గా బ్రతకగలం అనుకున్నాం. కానీ కాలం గిర్రున తిరిగి మళ్లీ మట్టిని మన వంటింటికి చేర్చింది. విద్యుత్ కుక్కర్లు, నాన్‌స్టిక్ ప్యాన్‌లు, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ..ఇలా ఆర్టిఫిషియల్ రోజులకి గుడ్‌బై చెబుతూ... మట్టి పాత్రల్లో వంట చేసుకొని ఆహా ఏమి రుచి అనే రోజులొచ్చాసాయి. మన తాతల కాలమంతా మట్టి చుట్టే తిరిగింది. పంటల నుంచి వంటల దాకా...అంతా అప్పట్లో మట్టిని నమ్ముకునే జీవనం సాగించారు. అయితే కాలక్రమంలో మనిషి కొత్త 'పాత్ర'ల్లోకి మళ్లాడు. దాదాపుగా మట్టి పాత్రల్లో వంట అనేది మరిచిపోయాడు.కానీ ఇప్పుడు పరిస్థితుల్లో ఊహించని మార్పులొచ్చాయి. కోవిడ్ తరువాత ఆరోగ్యంపై పెరిగిన అవగాహన, సోషల్ మీడియా ప్రభావం పుణ్యమా అని మళ్లీ మట్టికి జీవం వచ్చింది. సహజమైన జీవన విధానం ద్వారా కలిగే లాభాలు అర్థం చేసుకున్న కొందరు మళ్లీ పాత రోజుల్ని గుర్తు చేస్తున్నారు. మట్టి పాత్రలనగానే కుండలు తప్ప మరేం గుర్తుకు రావు. కానీ మారుతున్న ఆలోచనా ధోరణులకు అనుగుణంగా మట్టితో చేసిన అన్ని రకాల వంట పాత్రలు ఇప్పుడు హైదరాబాద్ వంటి హైటెక్ నగరాలలో సైతం దొరుకుతున్నాయి.

# పేదల పాలిట ఆపద్బాంధవుడు.

**-బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం.**

**-ఆపదలో ఉన్న పేద కుటుంబానికి బాసటగా నిలుస్తున్న ఆపద్బాంధవుడు.**

పెద్దేముల్ మార్చ్ 1(ప్రజాక్షేత్రం): పెద్దేముల్ మండల పరిధిలోని మాంబాపూర్ గ్రామంలో పేదల పాలిట ఆపద్బాంధవుడుగా నిలుస్తున్న కోటపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్ నారాయణ రెడ్డి.



**పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబానికి తన ఆర్థిక తోడ్పాటు:**

మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో మృతి చెందిన కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నారు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్ నారాయణ రెడ్డి. ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన దప్పు చిన్నప్ప కుటుంబానికి ఆర్థిక తోడ్పాటును అందించారు. గ్రామంలో ఏ కుటుంబానికి ఆపద వచ్చిన కుల మతాలకతీతంగా.. పీడిత కులాలకు పేద ప్రజలకు బాసటగా నిలుస్తూ, తన వంతు ఆర్థిక సాయంగా నగదు రూపాయలను తక్షణమే బాధిత కుటుంబానికి అందిస్తూ గ్రామానికి ఆదర్శంగా నిలుస్తున్నారు... మంబాపూర్ గ్రామ పెద్దలు, కోట్పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి.



**బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం:**

ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన వడ్డే అనంతయ్య కుటుంబానికి, దాహన సంస్కారాల నిమిత్తం తన తనకు తోచిన చిరు ఆర్థిక సాయంగా రూపాయలు 5 వేలను కుటుంబ సభ్యులకు తన వంతు సహకారం అందించి గొప్ప మానవత్వాన్ని చాటుకున్నారు.



**గ్రామంలో ఎవరికి ఆపద వచ్చిన అవసరం వచ్చిన చేయూతను అందిస్తున్నాడు.**

మంబాపూర్ గ్రామంలో ఏ పేద కుటుంబానికి ఆపద వచ్చిన అవసరం వచ్చిన కష్టం వచ్చిన కన్నీరు తుడ్చేందుకు తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని ముందుకు వస్తూ.. బాధితుల కుటుంబానికి ఆర్థిక చేతను అందిస్తున్నాడు. మంబాపూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాడి ఆశప్ప, అనారోగ్యంతో బాధపడుతూ, ఇటీవల కాలంలో మృతి చెందిన విషయం విధితమే. చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సాయంగా తనకు తోచిన చిరు సహాయం రూ.5 వేలను బాధిత కుటుంబానికి అందించి అవసరాలను తీర్చాడు. పేదల ఆపద్బాంధవుడు సాయిని నారాయణరెడ్డి.



**దాహన సంస్కారాల నిమిత్తం రూ.4వేల ఆర్థిక సహాయం:**

పెద్దేముల్ మండల పరిధిలోని రేగొండి గ్రామానికి చెందిన దండేగల నర్సింలు అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కోటపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్ నారాయణరెడ్డి, మృతుని కుటుంబాన్ని సంప్రదించి నరసింహులు మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరుస్తూ ..ఎల్లప్పుడూ ఏ ఆపద వచ్చిన మీ కుటుంబానికి అండగా, ఆసరగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సమయంలో దహన సంస్కారాల నిమిత్తం ఆర్థికసాయంగా రూ.4వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు.

# సమయపాలన పాటించని వైద్య సిబ్బంది.

**-మధ్యాహ్నం రెండు గంటలకే తాళం.**

**-సిబ్బంది లేక మండిపడుతున్న స్థానికులు.**

**-వేసవిలో ఆకస్మికంగా పశువులు వ్యాధి బారిన పడితే ఎవరికి చెప్పుకోవాలి అని ప్రశ్నిస్తున్నారు.**




పెద్దేముల్ మార్చ్ 1( ప్రజాక్షేత్రం): వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో వైద్య సిబ్బంది సమయపాలన పాటించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉండవలసిన వైద్యులు, మధ్యాహ్నం వరకే పరిమితమయ్యారని ఆందోళన చెందుతున్నారు. వేసవికాలంలో ఎండ తీవ్రత వల్ల పశువులు వ్యాధి బారిన పడితే ఎక్కడికి తీసుకెళ్లాలని ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా వేసవిలో పశు వులకు వచ్చే వ్యాధులకు సంబంధించి మందులు కూడా అందుబాటులో ఉండే విధంగా చూడాలని తెలిపారు.అధికారులు స్పందించి, ఉదయం నుంచి సాయంత్రం వరకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారి చిత్రపటానికి నివాళి

**- అమరుల త్యాగ ఫలితమే నేడు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కళ సాకారం..**

**- బోడ సునీల్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

నలగొండ,శాలిగౌరారం,మార్చి 01(ప్రజాక్షేత్రం): మార్చి 1 వ తేదిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం అమరులైన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా సందర్భంగా శాలిగౌరారం మండల కేంద్రంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ శాలిగౌరారం మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా కో-ఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణమాదిగ నాయకత్వంలో మాదిగ మరియు మాదిగ 58 ఉపకులాలకు విద్యార్థులకు విద్య,ఉద్యోగ, ఆర్థిక,రాజకీయ,సంక్షేమ పథకాలలో జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రంగాల్లో సమాన అవకాశాలు రావాలని 1994 నుంచి గత 30సంవత్సరాలుగా జరుగుతున్న ఉద్యమంలో మొదటి సారి 1999లో ఎస్సీ వర్గీకరణ జరిగి మాదిగలకు దాదాపు 22000 ఉద్యోగాలు రావడానికి అమరవీరుల అత్యగం ముఖ్య పాత్ర పోషించి తమ ప్రాణాలు పణంగా పెట్టిన వాళ్ళ కృషి వెలకట్టలేనిదనీ ఆయన అన్నారు కాంగ్రెస్



ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే వర్గీకరణ కోసం మాదిగలు గాంధీ భవన్ ఎదుట బలిదానం చేసుకొన్నారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ శాస్త్రీయంగా జరిగితేనే మాదిగ అమరులకు ఘన నివాళి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆ విధంగా ముందుకు పోవాలని డిమాండ్ చేశారు. లక్ష డప్పులు వెల గొంతుల మాదిగల సాంస్కృతిక ప్రదర్శన వుంటుందని మాదిగలు అందుకు సిద్ధం కావాలని అన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత ఎమ్మార్పిఎస్ మండల ఇంచార్జ్ కారుపాటి అంబేద్కర్ మాదిగ వహించారు ఎమ్మార్పిఎస్ మండల నాయకులు బట్ట సైదులు బట్ట శ్రీను బాకీ వెంకటయ్య గద్దపాటి అరవింద్ కళా మండలి అధ్యక్షులు వేముల నాగరాజు బట్ట లక్ష్మణ్ పనికెర రమేష్ వేముల వెంకన్న ఆకారం గ్రామ అధ్యక్షులు బొడ్డు నాగరాజు అడ్లూర్ గ్రామ అధ్యక్షులు మాచర్ల ప్రతాప్ సాయి అజయ్ నాగరాజు బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# చిట్టెం పహాడ్ గ్రామంలో ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం



నాంపల్లి,మార్చి 01(ప్రజాక్షేత్రం): మాదిగ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని నాంపల్లి మండల పరిధిలోని చిట్టెంపహాడ్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బుషిపాక నరేష్ మాదిగ" ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు ఘనంగా, నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బుసిపాక ఏడుకొండలు మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం కోసం అమరులైన మాదిగలను స్మరించుకుంటూ, అమరవీరుల ఆశయాలను సాధిస్తామని గుర్తు చేసుకుంటూ,వారు చేసిన త్యాగాలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాంపల్లి మండల గౌరవ సలహాదారుడు బూసిపాక లక్ష్మయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సాంస్కృతిక కళాకారుడు బుషిపాక ప్రసాద్ మాదిగ, మండల ఎంఆర్పిఎస్ నాయకులు రాములు,నరసింహ,యాదయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఇన్నోవేషన్ ఛాలెంజ్ లో మూడవ బహుమతి గెలుచుకున్న యస్ బి ఐ టి విద్యార్థులు

ఖమ్మం,మార్చి 01(ప్రజాక్షేత్రం): జాతీయ స్థాయి ఇన్నోవేషన్ ఛాలెంజ్ భారతదేశం 2047 అనే పోటీలో తమ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో మూడవ బహుమతి గెలుచుకోవడం తమకెంతో గర్వ కారణమని యస్ బి ఐ టి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.భారతదేశం 2047 పేరుతో నిర్వహించిన ఈ ఛాలెంజ్ విద్యార్థులకు ఆవిష్కరణ,వ్యవస్థాపకత (ఎంట్రప్రెన్యూర్షిప్) పై ప్రేరేపించి,ప్రోత్సహించేందుకు జాతీయ స్తాయిలో నిర్వహించారని ఈ పోటీలో విద్యార్థులు తమ ఆలోచనలను ప్రదర్శించడం మాత్రమే కాకుండా, అనుభవజ్ఞులైన పరిశ్రమ నిపుణులు మరియు ప్రొఫెషనల్ ఎంట్రప్రెన్యూర్స్ నుండి అభిప్రాయాలను స్వీకరించే అవకాశం పొందుతారని తెలిపారు. భారతదేశం నలుమూలల నుంచి ప్రఖ్యాత ఐ ఐ టి మరియు విశ్వవిద్యాలయల నుంచి విద్యార్థులు తమ ఆలోచనలను ఈ పోటికి ఆన్ లైన్ ద్వారా పంపడం జరిగిందని,వాటిలో 25 ఆలోచనలను ప్యానెల్ సభ్యులు రెండో రౌండ్కు అర్హత సాధించినట్లు ప్రకటించారని, తర్వాత దశలో విద్యార్థులు చేసిన ప్రదర్శనలను విశ్లేశించి ఫైనల్ రౌండ్ కు 12 టీమ్స్ ను ఎంపిక చేయగ,ఐసిఫ్ ఎఐ, జైపూర్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యక్ష ప్రదర్శనలో తమ కళాశాల విద్యార్థులు బకర్ అలీ మునీబ్ మరియు పి.హనుమయ్య లతో కూడిన టీం మూడవ బహుమతి గెలుచుకున్నారని తెలిపారు.కళాశాలలో విద్యార్థులుకు వినూత్న ఆలోచనలను వ్యాపార స్థాపన నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇన్నోవేషన్ సెల్ స్తాపించడం



జరిగిందని ప్రత్యేక ఆధ్యాపకుల పర్యవేక్షణలో ప్రతి రోజు విద్యార్థులకు కొంత సమయాన్ని కేటాయించామని, మొదటి సంవత్సరం నుంచే కోడింగ్ మరియు ఆప్టిట్యాడ్ పై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తునట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డాఎఎ జి.ధాత్రి తెలిపారు.తమ విద్యార్థులు సాదించిన విజయం కేవలం తమ కళాశాల కే కాకుండా ఖమ్మం జిల్లా మరియు తెలంగాణా రాష్ట్టానికే కీర్తి తెచ్చినట్లు వారు తెలిపారు. ఈ పోటీ దేశంలోని అగ్రశ్రేణి బిజినెస్ మేనేజ్మెంట్, టెక్నాలజీ మరియు అకౌంటింగ్ విద్యార్థులను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా, వారి వ్యాపార మరియు వ్యాపార స్థాపన నైపుణ్యాలను ప్రదర్శించేందుకు గొప్ప అవకాశాన్ని అందిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డాఎఎ జి. రాజ్ కుమార్ తెలిపారు. కొత్తగా అభివృద్ధి చెందుతున్న వ్యాపార మోడళ్ల పరంగా ఈ నైపుణ్యాలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటాయి. ఈ పోటీ ద్వారా భారతదేశ ప్రముఖ వ్యాపార నాయకులకు విద్యార్థులతో కలసి పనిచేసే అవకాశంతో పాటు శక్తివంతమైన నెట్వర్క్ ను అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని, పరిశ్రమ నిపుణులు మరియు వివిధ రంగాల వ్యాపార గురువులతో మమేకమయ్యే అవకాశాన్ని కల్పించాలని ఉద్దేశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్,గంధం శ్రీనివాస రావు, డాక్టర్ ఏ.వి.వి. శివ ప్రసాద్,డాక్టర్ రవీంద్ర బాబు, డాక్టర్ ఎన్.శ్రీనివాస రావు, ఇన్నోవేషన్ సెల్ బాద్యులు డాక్టర్ కే.స్ఫూర్తి,అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భవాని సమేత బాలగంగాధర స్వామి శివాలయ ఉత్సవాలు మరియు అన్నదాన కార్యక్రమం



నారాయణపురం,మార్చి 01 (ప్రజాక్షేత్రం): శ్రీ భవాని సమేత బాలగంగాధర స్వామి శివాలయం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలో శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తృతీయ బ్రహ్మోత్సవా వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు.ఆలయ పురోహితులు శ్రీ రామోజు శశికాంత్ ఉత్సవ విగ్రహాలతో పెళ్లి పందిరి లో శివపార్వతుల కళ్యాణం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించారు.

ఉదయం గ్రామ ప్రజల దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాచకొండ రాజు,సంబోజ సురేష్, ఎలిజాల శ్రీను,పగిల్ల నరసింహ,మేకల ముత్యాలు, పర్సనబోయిన మధుబాబు,పోలూజు వెంకటేష్,తోకల బిక్షపతి,తోకల శేఖర్, గంగాదేవి ప్రవీణ్,వెలిజాల శ్రీకాంత్,పర్సనబోయిన శివ, అకిటిసాయి సమరసింహారెడ్డి, సీతారాం,శివ భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఫౌండేషన్ సేవలు అమోఘం




చండూరు,మార్చి 01(ప్రజాక్షేత్రం): లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవా అధ్యక్షులు రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 20 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 2024 జనవరి ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శనివారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవా ఆధ్వర్యంలో 15 వ నెల పంపిణీ చేయడం జరిగింది. ఈ నెల నుండి మరొక పది మందిని పెంచి మొత్తం 30 మందికి నిత్యావసర సరుకులను అందించారు. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ అఫ్ చండూరు సేవా అధ్యక్షులు లయన్ సంగు జానయ్య హాజరై, వారు మాట్లాడుతూ మనం జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగిన సమాజానికి ఏదో ఒక సేవ చేయాలనే కోరికతో, సేవే లక్ష్యంగా ముందుకెళ్తున్న డాక్టర్ కోడి శ్రీనివాసులు గాంధీజీ ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి చేస్తున్న సేవలు అభినందనీయమని, స్ఫూర్తిదాయకమని తెలిపారు.

# నవ వధువుకు పుస్తే మట్టెలు అందజేసిన గోలి సంతోష్

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొల్గురు గ్రామనికి చెందిన నిరుపేద కుటుంబం పురం ఆంజనేయులు తండ్రి పోచయ్య కూతురు అలేఖ్య వివాహానికి శనివారం గజ్వేల్ లో పుస్తె మట్టెలు అందజేసిన లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్,కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ కుమార్ దంపతులు ఈ కార్యక్రమంలో కొల్గూర్ మాజీ ఎంపీటీసీ గొడుగు జ్యోతి స్వామి, గజ్వేల్ మండల బీసీ సేల్ అధ్యక్షులు పురం ఆంజనేయులు, పురం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రం

ఆదివారం 02 - 03 - 2025

## మాదిగ న్యాయవాదుల కో ఆర్డినేషన్ కమిటీ ఎన్నిక



**ఖమ్మం,మార్చి 01(ప్రజాక్షేత్రం):** ఖమ్మం నగరంలో కిన్నెర హెూటల్ నందు మాదిగ న్యాయవాదుల సమావేశం నిర్వహించారు.మాదిగ జాతి అభివృద్ధి కోసం,సమన్వయ సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐకంగా ఉండాలని మాదిగ న్యాయవాదుల కో ఆర్డినేషన్ కమిటీ నియమించడం జరిగిందని పేర్కొన్నారు.అప్పుడే సమస్యలను జాతీయస్థాయిలో పరిష్కరించుకోవడం జరుగుతుందని తెలిపారు. అధ్యక్షులు తేళ్ళూరి వెంకటేశ్వరరావు న్యాయవాది, ప్రధాన కార్యదర్శి కొల్లి నాగేశ్వరరావు న్యాయవాది, ఉపాధ్యక్షులు చేకూరి ముక్తేశ్వరావు న్యాయవాది, సహ కార్యదర్శి కందుకూరి ప్రసాద్ రావు న్యాయవాది, కమిటీ సభ్యులు కన్నెగంటి గోపి వేల్పుల రామయ్య, గౌరవ సలహాదారులు బొమ్మర రామ్మూర్తి,బివి రాఘవులు , బొడ్డు రాములు న్యాయవాదులు ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గద్దల దిలీప్, నారల పాటి అరుణ్ కుమార్, న్యాయవాదుల గుమస్తాలు నరసింహారావు,సోమయ్య , సాగర్,సామిమేలు,కల్చరల్ కమిటీ కన్వీనర్ యుద్ధనౌక పమ్మి రవి న్యాయవాది మరియు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## పైలెట్ ప్రాజెక్టు గ్రామాలలో నూరు శాతం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని తహాశీల్దార్ కు వినతి పత్రం



**ఖమ్మం,మార్చి 01(ప్రజాక్షేత్రం):** ముదిగొండ మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో ఇటీవల పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామంలో నూరు శాతం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని శనివారం మధ్యాహ్నం ముదిగొండ తహసిల్దార్ సునీత ఎలిజబెత్ కి ఆ గ్రామ లబ్ధిదారులు వినతి పత్రాన్ని అందజేశారు.17 ఇల్లు మాత్రమే ఇస్తానని అధికారులు చెప్పారని ఇది సరైనది కాదని 107 ఇండ్లు ఇవ్వాల్సి ఉందని వారు తహాశీల్దార్ దృష్టికి తీసుకుని వచ్చారు కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి వెంకట్ ఆధ్వర్యంలో సుమారు 20 మంది వారికి ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను చూపుతూ తాసిల్దార్కి,తలారి పిచ్చయ్య,మాలోజి గోవింద్, వెంకటేశ్వర్లు ,మాలోజి శ్రీను, గంధం రామకృష్ణ, దుంపల నాగరాజు,జాలాది రాంబాబు,కొత్త నరేశ్, కొనకండ్ల వెంకటనారాయణ, బొడ్డు శైలేంద్ర,బత్తిన సురేందర్ జాలాది శ్రీను,జాలాది అశోక్, చౌడం శ్రీనివాసరావు వినతి పత్రం అందజేశారు.

## ఇటీవల మరణించిన వారి దశదిన కర్మ కార్యక్రమాలకు హాజరైన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం,మార్చి 01(ప్రజాక్షేత్రం):** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ సక్కుబాయి భర్త టాకిర్యా మరణించడంతో వారి భౌతికకాయాన్ని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సందర్శించడం జరిగింది.టాకిర్య మరణం గ్రామ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని విచారం వ్యక్తం చేశారు.ఏన్కూరు మండలం జన్నారం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు గుత్త వెంకటేశ్వరరావు తండ్రిగారైన గుత్తా అనంతరామయ్య మరియు కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన కొనకంచి శంకర్ మాతృమూర్తి కొనకంచి కనకమ్మ దశదిన కర్మ కార్యక్రమాల్లో పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, గుత్తా వెంకటేశ్వరరావు, కొనకంచి శంకర్,శ్రావణ్,రామచంద్రు, భానోత్ నరసింహా నాయక్ మేకపోతుల మహేష్ శీలం పుల్లయ్య,బండి లక్ష్మీనర్సు బండి ఉపేందర్,మొగిలి శ్రీను ముత్తే బోయిన రామ్మూర్తి తాటిపల్లి నరసింహారావు, నల్లమోతు లక్ష్మయ్య తుమ్మలపల్లి ప్రభాకర్,అజ్మీర రాందాస్ అజ్మీర అర్జున్, వడియాల కృష్ణారెడ్డి కొర్ర రాములు భూక్య సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## కనిపించిన నెలవంక.. రంజాన్ నెల ప్రారంభం

**- ముస్లిం సోదరులకు పవిత్రమైన రంజాన్ మాసం ఆరంభం**

**- నెలవంక కనిపించడంతో ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.**

**- చంద్రుడి కనువిందుతో ఆనందోత్సవంలో ముస్లిం సోదరులు**




**పెద్దేముల్ మార్చ్ 1 (ప్రజాక్షేత్రం):** ముస్లిం సోదరులకు పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభమైంది. ఆదివారం తెల్లవారుజాము నుంచి ఉపవాస దీక్షలు చేపట్టనున్నారు. శనివారం సాయంత్రం దేశవ్యాప్తంగా నెలవంక కనిపించడంతో రంజాన్ మాసం ప్రారంభమైనట్లు మతపెద్దలు ప్రకటించారు. ప్రత్యేక ప్రార్థనల కోసం ఇప్పటికే మసీదులు ముస్తాబయ్యాయి. రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు, ప్రార్థనలు చేస్తారు, ఇది ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణ ఇస్తుందని పేర్కొన్నారు. ఉపవసాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని అందరు కలిసి మెలిసి సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.

## మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన చిట్టెడి అజిత్ రెడ్డి



**వలిగొండ,మార్చి 01(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన అంజి రెడ్డి, అనారోగ్యం కారణంగా మరణించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి పార్థివ దేహానికి నివాళులర్పించిన బిజెపి యువ నాయకులు చిట్టేడి అజిత్ రెడ్డి.

## విజ్ఞాన శాస్త్రంలో విద్యార్థుల ప్రదర్శనలు

**-చిన్నారుల మేధస్సు నుంచి ఆవిష్కృతమైన పరిశోధనలు నూతన ఆలోచనలకు నాంది పలకాలి:ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్**



**ఖమ్మం,మార్చి 01(ప్రజాక్షేత్రం):** జమ్మిబండ నారాయణ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు వివిధ సబ్జెక్టులలో ప్రాజెక్టులు ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఎంతో ఆకర్షించుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ పాల్గొని తిలకించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోని,శాస్త్రీయ వైఖరిని పెంపొందించుకుని, పరిశోధనాత్మక ధోరణిలో నడవాలని సూచించారు. చిన్నారుల మేధస్సు నుంచి ఆవిష్కృతమైన రకరకాల ప్రదర్శనలు నూతన ఆలోచనలకు నాంది పలకాలని కోరారు.ఏజీఎం రాంకి ఈ ప్రదర్శనలో సోలార్ సిస్టం ఒక చిన్న పాటి మ్యూజియం అందరినీ ఆకట్టుకునే విధంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ క్రాంతి,జెడ్ సి ఓ ప్రవీణ్,చాంప్స్ కో ఆర్డినేటర్ వినోద,కిడ్స్ కో ఆర్డినేటర్ నీలిమ,ప్రిన్సిపల్ రేఖ,ఎఒ నరసింహారావు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నెమలి కాల్వ తరపున ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ,మార్చి 01(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ ఇటీవల మరణించిన గాదె రామకృష్ణ కుటుంబానికి, స్వామి వివేకనంద ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్, నెమలి కాల్వ తరపున రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు గాదె వెంకటేష్, మాజీ సర్పంచ్ వంగాల భిక్షపతి గౌడ్,వంగాల గోపి గౌడ్,గడ్డం వెంకటేష్, శ్రీనివాస్,మహేష్,నాగరాజు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి.

**-క్రమం తప్పకుండా బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోవాలి**




**బషీరాబాద్ మార్చ్ 01 (ప్రజాక్షేత్రం)** ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు పాటిస్తూ శ్రద్ధ తీసుకోవాలని, దానికోసం ఎప్పటికప్పుడు బిపి షుగర్ ఆరోగ్యానికి సంబంధించిన వివిధ రకాలైన వైద్య పరీక్షలు చేయించుకోవాలి అని ఏఎన్ఎం రేణుక అన్నారు. శనివారం బషీరాబాద్ మండల పరిధిలోని వాల్య నాయక్ తండా అంగన్వాడి కేంద్రంలో ఎన్సీడీ కార్యక్రమంలో భాగంగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మహిళలకు, పురుషులకు.. బీపీ, షుగర్ సంబంధిత పరీక్షలు నిర్వహించి, మాత్రలు అందించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సూత్రాలు పాటించాలని, ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలని, మన చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రేణుక, ఎంపీహెచ్ఎల్ (ఎఫ్) సరిత, స్వప్న, ఆశ వర్కర్ రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి కి శుభాకాంక్షల వెల్లువ

**-పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలి:బసవపురం అంజయ్య గౌడ్**



**మొయినాబాద్,మార్చి 01 (ప్రజాక్షేత్రం):** రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టి ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన బసవపురం అంజయ్య గౌడ్ మొయినాబాద్ మండల సీనియర్ నాయకులు మాట్లాడుతూ కార్తీక్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు తన జీవితంలో ఎన్నో జరుపుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీకి బలోపేతం చేయాలని రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి అని పార్టీలో చాలా బలంగా వినిపిస్తున్నాయని ప్రజల ఆదరణ కూడా పొందిన చక్కని నాయకుడు మన కార్తీక్ రెడ్డి అని బసవపురం అంజయ్య గౌడ్ చెప్పుకొచ్చారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో భారీ ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు జరిపారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం నాయకులు రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకులు మరియు గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టి యు డబ్ల్యూ జే (ఐ జె యు) సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహణ



**వలిగొండ,మార్చి 01(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల కేంద్రంలో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక యూనియన్ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు దూలం శ్రీనివాస్,మండల అధ్యక్షులు పడమటి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం విజయవంతంగా పూర్తి అయింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం యూనియన్ ఎన్నో పోరాటాలు చేసిందని మున్ముందు కూడా జర్నలిస్టుల హక్కుల కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొడిగె మధుబాబు, మండల ఉపాధ్యక్షులు పల్సం మైసయ్య, వై సత్యనారాయణ రెడ్డి కోశాధికారి పల్సం బాలరాజు, సహాయ కార్యదర్శి జి అచ్చయ్య,ఆర్ మల్లేశం, కార్యవర్గం సభ్యులు కె శ్రీశైలం, యం వెంకటేశం,ఎన్ వలి, సంతోష్,బి మధు,డి,జి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ మండల కేంద్రంలో ఘనంగా మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవం



**మొయినాబాద్,మార్చి 01 (ప్రజాక్షేత్రం):** మొయినాబాద్ మున్సిపాలిటీ వార్డు లో డా"బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు కొండిగారి మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా 30 సంవత్సరాలనుండి పోరాడి సాధించన 9 శాతం రిజర్వేషన్ అమలయ్యే విధానం సరిగా లేదు ఇంకా 2శాతం పూర్తి రిజర్వేషన్ సాధించి మాదిగా అమర వీరులత్యాగానికి అంకితం చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లొ సీనియర్ నాయకులు కనగల సునీల్ కుమార్ మాదిగ,బోడ భాస్కర్ మాదిగ, ప్రేమ్ కుమార్ మాదిగ, మొయినాబాద్ మండల ఉపఅధ్యక్షులు దార్గు పల్లి రాజు మాదిగ,మరియు వివిద గ్రామాల అధ్యక్షులు రామగాళ్ల కుమార్ మాదిగ,రాజు మాదిగ, శివకుమార్ మాదిగ,మల్లేష్ మాదిగ,రాంచందర్ మాదిగ, గుడుపల్లి లక్ష్మణ్ మాదిగ,మహేష్ మాదిగ,కె. రవి మాదిగ,అజేయ్, మాదిగ,నరేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ కాలనీలో సీసీ రోడ్డు శంకుస్థాపన

**-భగత్ సింగ్ కాలనీలో సీసీ రోడ్డు ప్రారంభం.**

**-భగత్ సింగ్ కాలనీవాసులు కే సాయి.**



**చేవెళ్ల,మార్చి 01(ప్రజాక్షేత్రం):** చేవెళ్ల గ్రామం లోని భగత్ సింగ్ నగర్ కాలనీ లో నూతన సీసీ రోడ్ కోసం 10 లక్షలు నిధులు మంజూరు చేసిన చేవెళ్ల స్థానిక ఎంఎల్ఏ కలె యాదయ.మాజీ , వార్డు మెంబర్ స్వరూప శ్రీనివాస్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్ కాలనీ వాసులు మరియు యూత్ సభ్యులు కి. పాండు, యూత్ ప్రెసిడెంట్ ఏ .సాయి కుమార్, వి.మల్లేష్, ఎండి, రఫీక్ టీ .రామ కృష్ణ వారు కలిసి శాలువా కప్పి పువుల మలా వేసి కాలనీ వారి తరుపున హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు గుండల రాములు గారు,మార్పల్లి కృష్ణ రెడ్డి,మంగలి యాదగిరి పాల్గొన్నారు.

## పీస్ కమిటీ సమావేశం

**-రంజాన్ మాసంలో సందర్భంగా శాంతియుత వాతావరణంలో పండగను జరుపుకోవాలి**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని పిఎన్ఆర్ గార్డెన్ లో గజ్వేల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి సైదా, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి ఆధ్వర్యంలో పిస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య, గజ్వేల్ ఎలక్ట్రిసిటీ ఏఈ మారుతి హాజరయ్యారు. ఈ సందర్భంగా గజ్వేల్ సిఐ సైదా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ రేపటినుండి రంజాన్ మాసం మొదలవుతుంది కాబట్టి పీస్ కమిటీ సమావేశంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దానిలో భాగంగా ముస్లిం సోదరులు హిందువు సోదరులు పాల్గొనడం జరిగిందని అదేవిధంగా రంజాన్ మాసంలో ఎక్కువమంది ఉపవాసం ఉండడం జరుగుతుంది. ఇంద్ర పార్క్ చౌరస్తా సంగాపూర్ రోడ్డు వద్ద ఫుడ్స్ అమ్మడం జరుగుతుంది కాబట్టి ట్రాఫిక్ ఎలాంటి ఇబ్బంది పడకుండా జాగ్రత్త వహించాలి రాత్రివేళ పిల్లలు వెహికల్ రాష్ డ్రైవింగ్ చేయడం జరుగుతుంది కాబట్టి తల్లిదండ్రులు దృష్టిలో పెట్టుకొని వెళ్లకుండా చూసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ మరియు ఎలక్ట్రిసిటీ గురించి ఇలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలని వారు సూచించారు. ట్రాఫిక్ ఎలాంటి ఇబ్బంది కలగకుండా రోడ్లపైనే హారీస్ పెట్టకుండా చూసుకోవాలని సూచనలు చేశారు. మున్సిపాలిటీ వారికి సహకరించి తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి పెట్టగలరని మున్సిపల్ కమిషనర్ తేలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ముస్లిం సోదరులు హిందూ సోదరులు తదితరులు పాల్గొన్నారు